17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శుక్రవారం | 7 జూన్ 2024 | పేజీలు 8

## శ్రీవారికి మొక్కులు తీర్చుకున్న తిరుమల టీడీపీ అధ్యక్షుడు రాజుయాదవ్

**తిరుమల, మేజర్‌న్యూస్:** అంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయనుండడంతో తిరుమల టిడిపి అధ్యక్షుడు సుద్దాల రాజుయాదవ్ ఆధ్వర్యంలో వెంకటేశ్వరస్వామికి 501 టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. రాజు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయాలని ఆ దేవ దేవుడికి మొక్కుకున్నామన్నారు. అందులో భాగంగా గురువారం పలువురు టీడీపీ నాయకులతో కలసి అఖిలాండం వద్ద 501 టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నామని అన్నారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రం పురోభివృద్ధి చెంది, ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలని, చంద్రబాబు ఆయురారోగ్యాలు ఇవ్వాలని దేవుడ్ని కోరుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శివ షణ్ముగం, దేవరాజు, ఆనంద్ బాబు, బాలాజీ, విశ్వనాథం, పవన్ పాల్గొన్నారు.



# తిరుచానూరు సర్పంచ్‌పై కూటమినేతల దేగకన్ను



- నేడో రేపో పంచాయతీలోని నిధులు అవకతవకలు, పార్కింగ్ స్థలాలు, భూ కబ్జాలు, దందాలు, అనుచరుల ఆగడాలపై ఎమ్మెల్యే, ఎస్పీ , జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్న కూటమి నేతలు కార్యకర్తలు మహిళ నేతలు, బాధితులు
- అయితే ఎన్నో పర్యాయాలు గత వైసీపీ హయాంలో సర్పంచ్ రామచంద్రారెడ్డి, అతని అనుచరులపై ఫిర్యాదులు చేసిన పట్టించుకోని నాటి కలెక్టర్, రెవెన్యూ అధికారులు, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి
- త్వరలో రామచంద్రారెడ్డి, అనుచరులకు చుక్కల చూపించనున్న కూటమి నేతలు, బాధితులు


తిరుచానూరు పంచాయతీ
ఆడిట్ జరిగేనా..?

**అమరావతి, మేజర్‌న్యూస్:** తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి, అతని అనుచరుల అవినీతి అక్రమాలు, భూకబ్జాలు దందాలు, పార్కింగ్ స్థలాలపై పంచాయతీ పరిధిలోని నిధుల్లో జరిగిన అవినీతి అక్రమాలపై ఇప్పటికే కూటమి నేతలు కార్యకర్తలు, మహిళ నేతలు, బాధితులు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి ఫిర్యాదు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్నో పర్యాయాలు సర్పంచ్ రామచంద్రారెడ్డి, అతని అనుచరులపై వచ్చిన అవినీతి ఆరోపణలకు సంబంధించి అప్పటి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి, అప్పటి జిల్లా కలెక్టర్, ఎస్పీలకు కూటమి నేతలు, కార్యకర్తలు, మహిళా నేతలు, బాధితులు ఫిర్యాదుచేసిన పట్టించుకునే నాథుడే కరువయ్యారు. దీంతో సర్పంచ్ రామచంద్రా రెడ్డి, అతని అనుచరుల ఆగడాలకు హద్దు పద్దు లేకుండా పోయింది. వారు ఇష్టా నుసారంగా తిరుచానూరు మేజర్ పంచాయతీ పరిధిలోని నిధులను చేయడంతో పాటు పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూములను కాలువలను ఇష్టానుసారంగా ఆక్రమించుకొని కొట్లాది రూపాయ లు సంపాదించుకున్నాడు. అతని అనుచరులుకూడా అదే తరహాలో కోట్లు సంపాదిం చుకుని లగ్జరీ జీవి తాన్ని అనుభవిస్తు న్నారు. సర్పంచ్ రామచంద్రారెడ్డి అతని అనుచరుల అవినీతిపై అప్పటి కూటమి నేతలు అప్పటి జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకునే నాధుడే కరువయ్యారు. దీంతో ఆయన ఆయనతో పాటు అనుచరుల ఆగడాలు ఆకాశాన్ని అంటాయి. దీంతో రామ చంద్రారెడ్డి అతని అనుచరులు విచ్చలవిడిగా పంచాయతీలో నిధులు గోల్‌మాల్ చేశారు. వారు విచ్చలవిడిగా ప్రభుత్వ భూమిని కబ్జాలు చేశారు. అంతేకాకుండా విచ్చలవిడిగా పార్కింగ్ ప్లేస్‌లో

మిగతా 2లో

## ఈసీకి కలెక్టర్ సాదర స్వాగతం

**తిరుపతి, మేజర్‌న్యూస్:**

తిరుమల శ్రీవారి దర్శనార్థం విచ్చేసిన రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్ గురువారం సాదర స్వాగతం పలికారు. తిరుపతిలో కాసేపు విశ్రాంతి తీసుకున్నారు. అనంతరం తిరుమలకు చేరుకొని శ్రీవారిని దర్శించుకున్నారు.





# తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డిపై కూటమి నేతల "డేగ కన్ను"

(మొదటిపేజీ తరువాయి)

శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల నుంచి రెట్టింపు పార్కింగ్ ఫీజు వసూలు చేసి ఇవ్వని వారిపై దాడులకు దిగి వారిని భయభ్రాంతులకు నిత్యం గురి చేస్తుండే వారు. వాస్తవంగా తిరుచానూరు మేజర్ పంచాయితీలో సర్పంచ్ రామచంద్రారెడ్డి అతని అను చరులు ఆడింది ఆట పాడిందే పాట. ఇప్పటికే సర్పంచ్ రామచంద్రారెడ్డి అతని అనుచరులు చేసిన అవినీతి అక్రమాలు దందాల పై ఎమ్మెల్యే నానికి ఫిర్యాదు చేయడంతో పాటు నేడో రేపో కలెక్టర్ ఎస్పీలకు కూటమి నేతలు కార్యకర్తలు మహిళ నేతలు బాధితులు ఫిర్యాదు చేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం. కూటమి ఇచ్చిన ఫిర్యాదులపై సంబంధిత కలెక్టర్ ఎస్పీ, ఎమ్మెల్యే నాని ఏ విధంగా స్పందించి తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి అనుచరులపై ఏవిధంగా చర్యలు తీసుకుంటారు కొద్ది రోజుల్లో తేల నుంది. ఇప్పటికే సూర్య నేటి దినపత్రిక లో తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి అతని అనుచరులపై ప్రత్యేక కథనాలు వస్తున్న నేపథ్యంలో కొత్త ప్రభుత్వం సంబంధిత కలెక్టర్ ఎస్పీలో ఏ విధంగా స్పందిస్తారో వేచి చూద్దాం.


తిరుచానూరు సర్పంచ్ అవినీతి ఆగడాలకు హద్దులు లేవా..?

## రమణమ్మకు గాలి మురళి నాయుడు పరామర్శ

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం ఇలాగనూరు చెందిన ఎస్టీ కాలనీలో కాపురముంటున్న గురవయ్య భార్య రమణమ్మ పక్షవాతంతో బాధపడుతూ నారాయణాద్రి హాస్పిటల్‌కి వెళ్లగా ఆరోగ్యశ్రీ వర్తించలేదని చెప్పడంతో తిరిగి స్వగ్రామంకి చేరుకోవడం జరిగింది. విషయం తెలుసుకున్న గాలి మురళి నాయుడు వారిని పరామర్శించగా వారి ఆవేద నను వ్యక్త పరుస్తూ రమణమ్మ భర్తకు పింఛన్ ఆపివేయడం, ఇంటికి తాగునీటి సరఫరాను నిలిపి వేయడం జరిగిందని వ్యక్తపరిచారు. అనంతరం చరవాణి ద్వారా సచివాలయం సిబ్బందితో గాలి మురళినాయుడు మాట్లాడి నాలుగు రజక కుటుంబాలకు నీటి సదుపాయం కల్పించాలని, ఆపివేసిన పింఛను మంజూరు చేయాలని, వాళ్ళ కుటుంబానికి ప్రమాణ స్వీకారం అనంతరం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డితో మాట్లాడి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తామని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కొణతాం గౌరి శంకర్, ఎండేపల్లి జగదీశ్, చంద్ర పెయ్యల కస్తూరయ్య పాల్గొన్నారు.

## ఎన్నికలలో గెలుపోటములు సహజం

**- ప్రజాస్వామ్యంలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం సమంజసం కాదు**

**- వైకాపా నాయకులు విజయానంద రెడ్డి**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఎన్నికలలో గెలుపోటములు సమంజసమని, ప్రజాస్వామ్యంలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం సమంజసం కాదని వైకాపా నాయకులు విజయానంద రెడ్డి తెలిపారు. గురువారం నగరంలోని స్థానిక వైకాపా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విజయానంద రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో పోటీచేసిన అభ్యర్థులు గెలవడంతో సంబరాలు చేసుకోవడం సహజమని, ప్రతిపక్ష పార్టీ నాయకులు, కార్యకర్తలపై వారి ఆస్తులపై దాడులు చేయడం సమంజసం కాదని శాంతిభద్రతలకు విఘాతం కల్పించే చర్యలకు పాల్పడడం రాజకీయ నాయకులకు తగదన్నారు. వైకాపా నాయకులు, కార్యకర్తలపై దాడులు చేస్తే సహించేది లేద న్నారు. ఈ మీడియా సమావేశంలో మేయర్ ఆముద, డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, చూడ చైర్మన్ పురుషోత్తం రెడ్డి, ఇతర వైకాపా నాయకులు పాల్గొన్నారు.



## టీడీపీ విజయంపై మైనారిటీ విభాగం సంబరాలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ విజయంపై మాజీ కౌన్సిల్ చైర్మన్ షరీఫ్‌కు తెలుగుదేశం పార్టీ మైనారిటీ విభాగం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి మహబూబ్ బాషా శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు గురువారం టిడిపి సెంట్రల్ కార్యాలయంలో టిడిపి మైనార్టీ విభాగం నాయకులు షరీఫ్‌ను కలిసి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపి సంబరాలు చేసుకున్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ విజయంపై కేకులు కట్ చేసి నాయకులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ విభాగం తిరుపతి ఉపాధ్యక్షులు హర్షద్, కార్యదర్శి నసరుద్దీన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి అక్బర్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు అభినందనలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి జనసేన ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో విజయం అందించిన తిరుపతి ప్రజలకు, ఎమ్మెల్యేగా గెలిచిన ఆరణి శ్రీనివాసులుకు టిడిపి నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు గురువారం తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులును వారి నివాసంలో తిరుపతి కోపరేటివ్ బ్యాంకు మాజీ చైర్మన్ పులిగోరు మురళీకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు మబ్బు చెంగారెడ్డి, జేబీ శ్రీనివాస్, నాయకులు ఎం.కృష్ణయాదవ్, విజయ్, రఘు, జనసేన నాయకులు ఆనంద్ మర్యాదపూర్వకంగా కలిసి జన సత్కారంతో అభినందించి శుభా కాంక్షలు తెలిపారు.

**ఆరణికి 4 వార్డులలో భారీ మెజార్టీ...** గత నెల 13 జరిగిన ఎన్నికల్లో ఆరణి శ్రీనివాసులుకు పులిగోరు మురళీకృష్ణారెడ్డి భారీ మెజారిటీ అందించారు. ఆయనకు సంబంధించిన నాలుగు వార్డుల్లో రెడ్డి సామాజిక వర్గం ఓట్లు భారీగా పోలై 5106 మెజారిటీ తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పులిగోరు మురళి కృష్ణారెడ్డి వార్డులోని ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## సమస్యాత్మక గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిని హెచ్చరిస్తూ గురువారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎలక్షన్ కౌంటింగ్ అనంతరం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక ప్రాంతా లలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికల కౌంటింగ్ అనంతరం శాంతి భద్రతల సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తుగా నిలువరించాలనే ముఖ్య ఉద్దేశంతో జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి సబ్ డివిజన్, శ్రీకాళహస్తి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాగవేడు అక్కుర్తి గ్రామలలో శ్రీకాళహస్తి డీఎస్పీ ఉమామహేశ్వర్ రెడ్డి శ్రీకాళహస్తి రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం పోలీసులు ఫ్లాగ్‌మార్చ్‌ను నిర్వహించారు. సదరు గ్రామాలలో స్థానికులతో సమావేశమై చట్టాల గురించి అవగాహన కల్పిస్తూ, చట్టాన్ని ఎవరైనా అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు తప్పవని తీవ్రంగా హెచ్చరించారు. ప్రజలందరూ సంయమనం పాటిస్తూ, తమ వంతు బాధ్యతగా శాంతి భద్రతల పరిరక్షణ కొరకు పోలీస్ వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై, సిబ్బంది, కేంద్ర సాయుధ బలగాలు పాల్గొన్నారు.

## గెలుపు కోసం పోరాడిన యోధులకు అభివాదం

**టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** 2024 మే 13వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన సార్వత్రిక ఎన్నికలలోభాగంగా చిత్తూరు పార్లమెంటు తెలుగు దేశం పార్టీ పరిధి లోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలలో టిడిపికూటమి ఎమ్మెల్యే అభ్యర్థులను, టిడిపి చిత్తూరు పార్లమెంటు ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలుపునకు అలుపెరగని పోరాటం చేసిన చిత్తూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్ష కార్య వర్గ కమిటీ సభ్యులకు,బూత్ ఇంచార్జీలకు, యూనిట్ ఇన్చార్జులకు, క్లస్టర్ ఇంచార్జిలకు, మండల పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కార్యవర్గ కమిటీ సభ్యులకు, నియోజవర్గ నాయకులకు, రాష్ట్ర పార్టీ నాయకులకు, తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులకు, జనసేన, బిజెపి పార్టీల నాయకులకు, కార్యకర్తలకు గురువారం జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం ద్వారా ధన్యవాదాలు తెలిపారు.

# వాకాడులో కూటమి విజయోత్సవ సభ

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడులోని టీడీపీ పార్టీ నాయకులు సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి నివాసంలో గురువారం సాయంత్రం ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూటమి గెలుపుతో విజయోత్సవ సభనిర్వహించడం జరిగింది. టీడీపీ నాయకులు మాట్లాడుతూ టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి ప్రదాతగా, ఒక విజన్‌గా గుర్తించిన ప్రజలు అఖండ విజయం చేకూర్చారన్నారు. రాష్ట్రంలో టిడిపి జనసేన బిజెపి అభ్యర్థులు అత్యధికమెజార్టీతో గెలుపొందటమే కాకుండా అధికార పార్టీ అయిన వైఎస్ఆర్సి పార్టీ ప్రతిపక్షం కూడా రాలేదన్నారు. మండల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. భారీ కేక్‌ని కట్ చేసి నాయకులందరూ ఒకరికి ఒకరు స్వీట్‌తిని సంబరాలు జరుపుకున్నారు. ఈ సమావేశంలో సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, నంద గోపాల్ రెడ్డి, పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి, దువ్వూరు మధుసూదన్ రెడ్డి, దోసకాయల కృష్ణమూర్తి, జనార్దన్ రెడ్డి, హరీష్ నాయుడు, విన్నమాల ద్వారకనాథ్ రెడ్డి, చరణ్ రెడ్డి, మేరిక కాంచన్, మోహన్‌నాయుడు, వేణునాయుడు, బత్తిన ప్రమీల, చిరంజీవ, నెల్లూరు సుధాకర్ రెడ్డి, అన్నమేటి చంద్రయ్య, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## ఆంజనేయస్వామికి పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలంలో ఉన్న ఆలతూరు పంచాయతీలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో గంగాధర నెల్లూరు నియోజకవర్గ చరిత్రలో మొట్టమొదటి సారిగా తెలుగుదేశం పార్టీ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా డాక్టర్ విఎస్.థామస్ భారీ మెజార్టీతో గెలిచిన సందర్భంగా ఆలతూరు గ్రామంలో ఆంజనేయస్వామి ఆ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మెల్యే తమ్ముడు నిధి గ్రామస్తులు పాల్గొన్నారు.



## చంద్రబాబును కుటుంబ సమేతంగా కలిసిన ఎమ్మెల్యే



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ నూతన శాసన సభ్యులుగా ఎన్నికైన డాక్టర్ థామస్, వారి కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని ఘనంగా సన్మానించారు. డాక్టర్ థామస్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతుకృషి చేస్తామని, నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలన్నారు. కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయంవద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి చిత్రపటాన్ని సన్నిధి వీధుల్లో ఊరేగించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రాజశేఖర్, కోశాధికారి చిరంజీవి రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు అధ్యక్ష సంఖ్యలో పాల్గొన్నారు.

## పార్టీ గెలుపునకు మీ కృషి అభినందనీయం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** 2024 మే 13వ తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు గెలుపుకు విశేష కృషి చేసిన రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య దర్శి అశోక్‌ను గురువారం నగరంలోని స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీనాయకులు జిల్లా క్రిష్టియన్ సెల్ అధ్యక్షులు మేషక్, చిత్తూరు నియోజకవర్గం ఎస్సీ జిల్లా కార్యదర్శి సురేష్, పూతలపట్టు నియోజకవర్గం, బీసీ సెల్ అధ్యక్షులు ధరణి చిత్తూరు మండలం ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోవిందరాజులు, కుర్చీవేదు శరవణ తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ వైకాపా పార్టీ నాయకుల దౌర్జన్యాలను తట్టుకొని చాకచక్యంగా గెలుపుకు కృషి చేసిన వారికి అభినందనలు తెలియజేయడం ఆనందదాయకం అన్నారు.




## పీహెచ్‌డీ ప్రవేశ ఇంటర్వ్యూలు వాయిదా

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో పిహెచ్‌డీ ప్రవేశానికి ప్రకటించిన ఇంటర్వ్యూల షెడ్యూల్ పడిందని ఏపీఆర్‌సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ బి.దేవప్రసాద రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10 నుంచి 13 వ తేదీ దాక పీహెచ్.డీ ప్రవేశానికి ఇంటర్వ్యూలు నిర్వహించాలని భావించారు. అయితే అనివార్య కారణాల వల్ల ఇంటర్వ్యూలు వాయిదా పడ్డాయి. ఇంటర్వ్యూలు ఎప్పుడు నిర్వహించేది త్వరలోనే తెలియజేస్తామన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన జీవరత్నం నాయుడు దంపతులు

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** నగరి నియోజకవర్గం ఎమ్మెల్యేగా అఖండ మెజారిటీతో గెలుపొందిన శిరీష, గాలి భాను ప్రకాష్, వారి తనయులు రామ్ నాయుడు ను పుత్తూరు పట్టణ అధ్యక్షులు గాలి లక్ష్మీ, గాలి జీవరత్నం నాయుడు, ఐటీడీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ భాను, జి.గోపీనాథ్ కలిసి దుశ్శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. 164సీట్లతో తెలుగుదేశం కూటమి గెలుపుతో రాష్ట్రానికి, 45,004ఓట్ల మెజారిటీతో భానుప్రకాష్ గెలుపుతో నగరి నియోజకవర్గానికి మంచి రోజులు వచ్చాయని, ఇకపై నగరి నియోజకవర్గం సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. దాదాపు 61 శాతంఓట్లు భానుప్రకాష్‌కి వచ్చాయని ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.



## తిరుపతి అభివృద్ధి కూటమి బాధ్యత

**అవినీతికి కోమ్ము కాసిన అధికారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు**

**వైసీపీ అక్రమాలను బయట పెట్టి విచారణ చేపడతాం**

**జగన్ కపట నాటకాలు ఇంకా ఆపలేదు**

**తెలుగు యువత రవి నాయుడు**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వైసీపీ ఐదేళ్ల పాలనతో అరాచక ఉన్మాది నియంతలా వ్యవహరించిన జగన్ ప్రభుత్వాన్ని ప్రజల ఓట్లతో గద్ద దింపారని, ఎన్డీఏ కూటమి భారీ విజయానికి సహకరించిన రాష్ట్ర తిరుపతి ప్రజలందరికీ కృతజ్ఞతలుతెలుపుతూ తిరుపతి నగర అభివృద్ధి కూటమి బాధ్యతని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు స్పష్టంచేశారు. ఆధ్యాత్మిక తిరుపతి నగరంలో గత వైసిపి ప్రభుత్వం హయాంలో చేసిన అక్రమాలను ఆధారాలతో సహా బయట తీసి అవినీతి వైసిపికి కొమ్ముకాసిన అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గురువారం ప్రెస్‌క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి, జనసేనను అడ్డుపడిన సన్నివేశ చిత్రాన్ని మీడియా ప్రతినిధులకు చూపించి మాట్లాడారు. ప్రజలు ఇంతగా తమ ఓటు తీర్పు చెప్పినా కూడా మాజీ ముఖ్యమంత్రి జగన్ తన నటన ఆపలేదన్నారు. తిరుమలలో ఈవో ధర్మారెడ్డి, మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి పాల్పడిన అక్రమాలపై విచారణ చేయించి వాస్తవాలను బయటపెడతామన్నారు. వైసీపీ ప్రభుత్వం అడ్డం పెట్టుకొని అక్రమాలకు కొమ్ము కాసిన మున్సిపల్ కార్పొరేషన్, తుడా, టీటీడీ అధికారులు ఎవరిని కూడా విడిచి పెట్టే ప్రసక్తే లేదన్నారు. తిరుమల వైభవాన్ని కాపాడడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అదే సమయంలో అరాచకాలకు పాల్పడిన వారిని శిక్షించడానికి ముందంజలో ఉంటుందన్నారు. అమరావతి రాజధాని నిర్మాణం జరిగి తీరుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కూటమి ఉమ్మడి మేనిఫెస్టో ప్రకారం యువతకు ఉపాధి అవకాశాలు, రాష్ట్రానికి పరిశ్రమలను తీసుకురావడానికి సంసిద్ధులై పని చేస్తామని హామీ ఇచ్చారు. ఓటమిపాలైనా కూడా జగన్ మారలేదని, బటన్ నొక్కానని చెబుతున్నారే తప్ప రాష్ట్రం అభివృద్ధి గురించి ఒక్కసారి కూడా మాట్లాడిన ప్రసక్తే రాలేదన్నారు. ఏ తప్పు చేయని చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయించారని, అధికార అహంతో నారా లోకేష్ పాదయాత్రను అడ్డుకున్నారని, అధికారం కోసం సొంత బాబాయిని హత్య చేసిన వారిని కాపాడుతూ వచ్చింది మీరు కాదా అని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి మహానటుడని ఓటమిపాలైన కూడా ఇంకా డ్రామాలాడుతున్నారన్నారు.

వైసీపీ ప్రభుత్వం దోచుకున్న సొమ్మును సజ్జల విజయసాయిరెడ్డి పెద్దరెడ్డి ఇంట్లో దాచి ఉంచారన్నారు. శ్రీవారిని అడ్డం పెట్టుకొని కొంతమంది వైసీపీ నేతలు కోట్ల రూపాయలు సంపాదించారని ఆరోపించారు. మాజీ మంత్రి రోజా టికెట్ల వ్యాపారంపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతంలో విధంగా కలియుగ దైవం శ్రీవారి ఆలయా పవిత్రను ఆచారాలను కచ్చితంగా కాపాడతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఆర్పి శ్రీనివాసులు, అధికార ప్రతినిధి తోట వాసు, కరణం సందీప్, రంజిత్ నాయుడు, శ్రీరాంబాబి, దిలీప్ రాయల్, రఫీ, లోకేష్ రాయల్, గోపి, జై చంద్ర, వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

## జ్ఞానేంద్ర రెడ్డి తన పదవికి రాజీనామా

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఎన్ఆర్ఐ ప్రభుత్వ సలహాదారుడుగా మహాసముద్రం జ్ఞానేందర్ రెడ్డి తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు గురువారం తెలిపారు.



తన పదవికి రాజీనామా చేసి ఆ లేఖను గురువారం ఉదయం సిఎస్ జవహర్‌రెడ్డికి పంపించానని, ప్రజాతీర్పును గౌరవిస్తూ తన పదవికి రాజీ నామా చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఆరణికి వెంకట పుష్పావతి ఘనసన్మానం

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి ఎమ్మెల్యేగా అఖండ మెజార్టీతో గెలుపొందిన ఆరణి శ్రీనివాసులను టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంకట పుష్పావతి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. శాలువా పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. తిరుపతి నియోజకవర్గ పరిధిలో 33వ డివిజన్లో అన్ని డివిజన్ల కంటే 2వేల ఓట్ల మెజార్టీ ఇప్పించిన వెంకటపుష్పావతిని ఎమ్మెల్యే శ్రీనివాసులు అభినందించారు. అంతేకాకుండా భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు చేస్తూ ప్రధానంగా మహిళా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో టీడీపీ నేతలు మహిళా నేతలు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎంపీపీ కోటలో టీడీపీ పాగా

**సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని అభినందించిన ఎమ్మెల్యే థామస్**

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని వెదురుకుప్పం మండలంలో ఎంపీపీ కోటలో తెలుగుదేశం పార్టీ పాగా వేయడంతో వైసీపీకి బీటలు వారింది. మండలంలోని గంటావారి పల్లి పంచాయతీలో ఎంపీపీ బండి నాగరాణి హేమ సుందర్ రెడ్డి వైసిపి నాయకులుగా చలామణి అవుతూ మండలాన్ని శాసించేవారు. అదే గ్రామంలో సాఫ్ట్వేర్ ఉద్యోగిగా ఉన్న బండి విష్ణువర్ధన్ రెడ్డి ఎంపీపీకి అండదండలు అందించేవారు. వీటన్నిటినీ గ్రహించిన ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఎలాగైనా ఎంపీపీని దెబ్బతీసి ఓటు బ్యాంకును తమవైపు మళ్ళించుకోవాలన్నా భావనతో బండి విష్ణువర్ధన్ రెడ్డిని తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గు చూపే విధంగా థామస్ పావులు కదిపారు. గంటవారిపల్లి పంచాయతీలో పలుకుబడి ఉన్న విష్ణువర్ధన్ రెడ్డి తన అనుచరులను తెలుగుదేశం పార్టీ వైపు మళ్ళించారు. గత 30 సంవత్సరాల నుండి గంటవారిపల్లి పంచాయతీ కాంగ్రెస్ పార్టీకి, వైసీపీ పార్టీకి కంచు కోటగా ఉండేది. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా గంటవారిపల్లి పంచాయతీలో తెలుగుదేశం పార్టీకి మెజార్టీ వచ్చేది కాదు. వీటన్నిటిని లెక్కలు వేసుకున్న థామస్ ఎలాగైనా బద్దలు కొట్టాలన్న కృతనిశ్చయానికి వచ్చారు. బండి విష్ణువర్ధన్ రెడ్డి, అతని అనుచరులను తమ వైపు మళ్ళించుకోవడంతో మే13 జరిగిన ఎన్నికల్లో గంటవారిపల్లి పంచాయతీలో ఎక్కువ శాతం తెలుగుదేశం పార్టీకి ఓట్లు పడే విధంగా జాగ్రత్తలు తీసుకున్నారు. జూన్ 4న వెలువడిన ఫలితాల్లో గంటవారిపల్లి పంచాయతీలో తెలుగుదేశం పార్టీకి ఓట్లు ఎక్కువగా వచ్చి మెజార్టీని సాధించింది. దీంతో ఎంపీపీ కోటలో టిడిపి పాగా వేసినట్లయింది. పంచాయతీలోమెజార్టీ సాధించడం పట్ల ఎమ్మెల్యే థామస బండి విష్ణువర్ధన్ రెడ్డిని, పంచాయతీ ప్రజలను అభినందించారు.





# చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళకు చంద్రబాబు శుభాకాంక్షలు

**- కొత్తగా ఎన్నికైన టిడిపి ఎంపీల సమావేశానికి హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** టిడిపి అధినేత ఆంధ్ర ప్రదేశ్ కు కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉండవల్లిలోని తన నివాసంలో నిర్వహించిన నూతనంగా ఎన్నికైన తెలుగు దేశం పార్టీ పార్లమెంటరీ సభ్యుల సమావేశానికి గురువారం చిత్తూరు ఎం పీ దగ్గుమళ్ళ ప్రసాదరావు హాజరయ్యారు. రెండు లక్షల 25 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొంది, చరిత్ర తిరగరాసిన దగ్గుమళ్ళ ప్రసాదరావును నారా చంద్రబాబునాయుడు ఈ సందర్భంగా అభినందించారు. చిత్తూరు పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో పోలైన ఓట్ల గురించి కూడా చంద్రబాబు దగ్గుమళ్ళ ప్రసాదరావును అడిగి తెలుసుకున్నారు. అనతి కాలం లోనే ప్రజా ఆదరణ పొంది, వారి ఆశీస్సులు అందుకుని, పట్టుదల, కృషి తన ఆయుధాలుగా ఎంచుకొని, టిడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయపరచుకొని, తమ అధినేత




నారా చంద్రబాబు నాయుడుతో కొత్తగా ఎన్నికైన టిడిపి ఎంపీల సమావేశానికి హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద రావు, దగ్గుమళ్లను అభినందిస్తున్న చంద్రబాబు

నమ్మకాన్ని వమ్ము చేయకుండా, భారీ మెజారిటీని నమోదు చేసి, చరిత్ర సృష్టించిన దగ్గుమళ్ళ ప్రసాదరావు కాబోయే సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు గారు కూడా, ఏ.పికి నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న తమ అధినేత నారా చంద్రబాబు నాయుడుకుముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# చక్ర స్థానంతో ముగిసిన వార్షిక బ్రహ్మోత్సవాలు

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు భాగంగా గురువారం ఉత్సవమూర్తులు పల్లకిపై ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఉదయం సుప్రభాత సేవతో మేలు కొలిపి శుద్ధితోమాల కొలు వు పంచాంగ శ్రవణం అర్చన మొదటి గంట సర్వదర్శనం, అనంతరం స్కంద పుష్కరిణి వద్ద స్వామివారికి చక్ర ఆల్వార్ పాలు పెరుగు తేనె హరిద్రవం నారికెల జలం సుగంధద్ర ద్రవ్యాలతో స్థాపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం ఆలయం వద్ద ధ్వజావరోహణ కార్యక్రమాన్ని భాజా భజంత్రీలు వచ్చారు నడుమ కోలాటాలు చెక్కభజనలు గోవింద నామ స్మరణలతో నడుమ నిర్వహించారు. అనంతరం స్వామివారికి ఏకాంత సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవోనాగరత్నమ్మ ఏఈఓ పార్థసారథి, సూపరింటెండెంట్ సోమశేఖర్, ఆలయ అధికారి సురేష్ బాబ, షరాబు సురేష్ కుమార్, కంకణ భట్టాచార్యులు దాశరధి, గోపాలచార్యులు, సెక్యూరిటీ సిబ్బంది భక్తులు




# 16 న యుపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్ష

**- జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్**

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** ఈనెల జూన్16 తేదీన నిర్వహించనున్న యుపి ఎస్సి సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షల నిర్వహణ కోసం అన్ని చర్యలు తీసుకుంటామని యూపీఎస్సీ అధికారులకు జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్ వివరించారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ నందలి డిఆర్ఓ ఛాంబర్ నుండి ఈ నెల 16 న జరగనున్న యుపిఎస్సి సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షల నిర్వహణపై యుపిఎస్సి అధికారులు నిర్వహించిన గూగుల్ మీట్ కు జిల్లా రెవెన్యూ అధికారి కలెక్టర్ సూచనల మేరకు హారయ్యారు. ఈ సందర్భంగా యుపీఎస్సీ అధికారులు మాట్లాడుతూ ఈనెల 16 వ తేదీన యుపిఎస్సి సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్ష జరగనున్న నేపథ్యంలో ఇం దుకు సంబందించిన ఏర్పాట్లను సంబందిత అధికారులు పూర్తి చేయాలని అన్నారు. డి ఆర్ ఓ వివరిస్తూ ఈ పరీక్షకు తిరుపతి జిల్లాలో 11 సెంటర్లు కేటాయించడం జరిగిందని, మొత్తం 5518 మంది అభ్యర్థులు హాజరు కానున్నారు. 11 మంది తహశీల్దార్లను లైజన్ అధికారులుగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు, 144 సెక్షన్ అమలు, మెడికల్ క్యాంపులు, నిరంతర విద్యుత్, త్రాగు నీరు, విద్యార్థులను పరీక్షా కేంద్రాలకు తీసుకుని వెళ్ళేందుకు బస్సులు ఏర్పాటు, తదితర ఏర్పాట్లు చేయనున్నామని వివరించారు.



# టీటీడీ ఈవో ధర్మారెడ్డి పాస్ పోర్ట్ సీజ్ చేయండి..

- **టీటీడీలో చాలా లెక్కలు తేలాల్సి ఉంది..**
- **పారిపోకుండా లుక్ అవుట్ నోటీసులు ఇవ్వండి..**
- **తిరుమల టోల్ గేట్ వద్ద నిఘా పెట్టండి..**
- **జనసేన నేత కిరణ్ రాయల్**

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్ :** టీటీడీ ఈఓ ధర్మారెడ్డి పాస్పోర్టును



వెంటనే సీజ్ చేయాలని, తిరుమల తిరుపతి దేవస్థానములు ఈఓగా గత ఐదు సంవత్సరాలుగా ఎలాంటి అర్హత లేకపోయినా, ఐ.ఏ.ఎస్. కాకపోయినా, గత అధికార పార్టీ అండదండలతో తి.తి.దే. తిరుమలలో ఈఓగా వుండి అనేక అవినీతి కార్యక్రమాలకు ఈవో ధర్మారెడ్డి పాల్పడ్డారని, తిరుమలలో స్వామివారి నగలు, ఆభరణాలు, శ్రీవాణి ట్రస్టుకు సంబంధించిన ఎన్నో అవినీతి కుంభకోణాలు చేసి, టీటీడీ నిధులలో ఎన్నో గోల్మాల్ చేసి, భక్తులు శ్రీవారికి సమర్పించిన హుండీ కానుకలపై సరైన లెక్కలు చూపకుండా.. ఈరోజు ప్రభుత్వం మారగానే సెలవు పెట్టి దేశం వదిలి వెళ్లిపోవడానికి ప్రయత్నిస్తున్నాడని.. తిరుపతి జనసేన పార్టీ ఇంచార్జ్ "కిరణ్ రాయల్" గురువారం స్థానిక పద్మావతి పురంలోని సిఐడి ఆఫీసు నందు ఫిర్యాదు చేశారు.ధర్మారెడ్డి అవినీతి లెక్కలు చాలా తేలాల్సి ఉందని, ఆయన విదేశాలకు పారిపోకుండా చర్యలు తీసుకోవాలని, టీటీడీ ఈవో ధర్మారెడ్డి పాస్ పోర్ట్ సీజ్ చేసి, లుక్ అవుట్ నోటీసులు ఇవ్వాలని, తిరుమల టోల్ గేట్ వద్ద నిఘా పెట్టాలని.. జనసేన నేతలు రాజారెడ్డి, సుభాషిని, సుమన్ బాబు మునస్వామి, కిషోర్, ఆది, సాయి, పురుషోత్తం, రాజేంద్ర, సిద్దు తదితరులతో కలిసి మీడియా ముఖంగా కిరణ్ డిమాండ్ చేశారు.




# కూటమి గెలుపు చారిత్రాత్మకం

**జిల్లా ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షులు రాఘవులు, కార్యదర్శి రఘు**

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** ఈ నెల 4 వ తేదీన వెలువడిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల కూటమికి చెందిన అభ్యర్థులకు భారీ విజయాన్ని కల్పిస్తూ ప్రజలు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ (ఏపీ ఎన్జీవో ) అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.వి రాఘవులు, వీజీ రఘు గురువారం ఒక సంయుక్త ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నాలుగో సారి ముఖ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించనున్న నారా చంద్రబాబునాయుడుకు ఈ సందర్భంగా వారు శుభాకాంక్షలు తెలియజేశారు. కూటమి అభ్య ర్థుల విజయంలో, చారిత్రాత్మక తీర్పులో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. తమ పోస్టల్ పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో పాటు, వారి కుటుంబ సభ్యుల ఓట్ల వినియోగం పట్ల ఉద్యోగులు చిత్తశుద్ధిని ప్రదర్శిస్తూ రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచారని ప్రశంసిం అనేక ఇబ్బందులను తట్టుకొని తమ విజ్ఞతను ప్రదర్శిస్తూ 80 శాతంకు పైగా ఓట్లను కూటమి అభ్యర్థులకు పోల్ చేసి ప్రజా తీర్పుకు మార్గదర్శకులయ్యారని అభినందించారు. రాష్ట్ర పాలనలో, ప్రజాస్వామ్యంలో ఉద్యోగుల పాత్ర కీలకమని, అలాంటి ఉద్యోగులను నిర్లక్ష్యం చేస్తే ఏం జరుగుతుందో ఇటీవల జరిగిన ఎన్నికలు రుజువు చేశాయన్నారు. ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ ఓట్ల వినియోగానికి సరైన ఏర్పాట్లు చేయడంతో పాటు, ఆయా ఓట్ల వినియోగంలో సాంకేతిక సమస్యలను పరిష్కరించడంలో ఎన్నికల అధికారులకు పూర్తి సహాయ, సహకారాలందించిన జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ షన్మోహన్‌కు ఏపీ ఎన్జీవో అసోసియేషన్ చిత్తూరు జిల్లా శాఖ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఉద్యోగుల ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను పరిష్కరించడంలో నూతనంగా ఏర్పడనున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. అదే క్రమంలో ప్రభుత్వానికి, ఉద్యోగులకు మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించేలా నూతన రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.



# కొత్త ప్రభుత్వంపై కోటి ఆశలతో ద్రవిడ తాత్కాలిక ఉద్యోగులు

**- 11 నెలలుగా జీతాలు అందక ఉద్యోగుల అవస్థలు**

**- తెలుగుదేశం ప్రభుత్వం హామీలకై ఎదురుచూస్తున్న ఉద్యోగులు**

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** ద్రావిడ విశ్వవిద్యాలయంలో తాత్కాలిక ఉద్యోగులు గత 11 నెలలుగా జీతాలు అందక అవస్థలు పడుతున్నారు. అయితే ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడంతో శ్రీ నారా చంద్రబాబు నాయుడు నియోజకవర్గమైన కుప్పంలోని ద్రావిడ వర్సిటీలో పాలనను గాడిలో పెట్టి వర్సిటీ లో విధులు వేస్తున్న తాత్కాలిక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై వేయి కళ్ళతో వేచి చూస్తున్నారు. స్థానికంగా రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సైతం వర్సిటీ తాత్కాలిక ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని పదేపదే హామీలు ఇచ్చారు. అదేవిధంగా ద్రావిడ విశ్వవిద్యాలయ అభివృద్ధికి సంబంధించి కుప్పం మేనిఫెస్టోలో సైతం పొందుపరచడం సంతోషదాయకమని, సిటీలో ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయడం.. చిత్తూరు జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలను వర్సిటీకి అనుసంధానం చేస్తామని హామీ ఇవ్వడం వంటివి శుభ పరిణామం అన్నారు. ప్రస్తుతం తమకు అందాల్సిన 11 జీతాలు వీలైనంత త్వరగా అందించేందుకు నూతన ప్రభుత్వం కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం జీతాల కోసం వర్సిటీ తాత్కాలిక ఉద్యోగులు వర్సిటీ పరిపాలన ఎదుట రెండు నెలలుగా నిరసనను తెలియజేస్తున్నారు. వర్సిటీ ఏర్పడినప్పటి నుంచి తత్కాలిక ఉద్యోగులుగానే చాలీచాలని జీతాలతో సర్దుకుంటూ వస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ వీధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికి కనీసం 12 ఏళ్లకు పైగా అనుభవం ఉన్నా వీరి పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిపోయింది. వర్సిటీలోని తాత్కాలిక ఉద్యోగుల సమస్యలను పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ఇప్పటికైనా తమ సమస్యలు పరిష్కారం అవుతుందని ఆశాభావంతో ఎదురుచూస్తున్నారు. అయితే గతంలో పనిచేసిన అధికారులు ఒక్కొక్కరుగా రాజీనామాలు చేస్తూ తప్పుకుంటున్నారు. దీంతో నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టే అధికారులు సైతం తాత్కాలిక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పాటుపడాలని కోరుతున్నారు.

# తిరుమలలో భారీ వర్షం

**తిరుమల, మేజర్ న్యూస్:** వరుణుడి రాకతో వాతావరణం ఒక్కసారిగా మారి తిరుమల అంతా జలపాతాలను తలపిస్తున్నాయి. వర్ష కాలంలో కురిసే తొలకరి చినుకులు కావడంతో భక్తులు ఆనందంగా ఆస్వాదిస్తున్నారు. భక్తులు కొద్దిపాటి ఇబ్బందులకు గురి అయిన ప్రకృతి ఇస్తున్న చల్లదనాన్ని ఆస్వాదిస్తున్నారు. తిరుమలలో రోడ్లు అన్ని వర్షపు నీటితో నిండి పోయాయి. భారీగా కురిసిన వర్షానికి నాలుగు మాఢ వీదులు జలమయం కాగా..., స్వామి వారి దర్శనానికి వెళ్ళిన భక్తులు, స్వామి వారి దర్శనం అనంతరం బయటకు వచ్చిన భక్తులు వర్షానికి తడిచి ముద్ద అయ్యారు. స్వామి వారి దర్శనం తరువాత వెలుపలకు వచ్చిన భక్తులు తమ వసతి గృహాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అకాల వర్షంతో తిరుమలలో వాతావరణం మరింత చల్లగా ఆహ్లాదకరంగా ఉండడంతో భక్తులు చల్లదనాన్ని ఏంజాయ్ చేసారు.






## లక్ష్యం ముందు లక్ష సవాళ్లను ఎదుర్కొన్న లోకేష్

**- రాష్ట్ర ఒబిసి ఫోరం కన్వీనర్ బడి సుధాయాదవ్**

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హాట్ సీట్ మంగళగిరి నియోజకవర్గం. మంగళగిరి నియోజకవర్గంలో భారీ మెజారిటీతో నారా లోకేష్ ఘన విజయం సాధించారని రాష్ట్ర ఒబిసి ఫోరం కన్వీనర్ బడి సుధాయాదవ్ అన్నారు. గురువారం మంగళగిరిలో నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బడి సుధాయాదవ్ మాట్లాడుతూ 2019 ఎన్నికలలో మంగళగిరి నియోజకవర్గం నుండి పోటీ చేసి ఓటమి పాలైన లోకేష్, నాటి ఓటమి తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి అనేకమార్లు అవమానాలను ఎదుర్కొన్నారు. యువగళం పాదయాత్ర లో అడుగడుగునా అడ్డంకులు సృష్టించారు. తండ్రిని అన్యాయం అరెస్ట్ చేసి జైలుకు పంపారు. అయినా ఒక్క స్వప్నాన్నీ నిదురపోనివ్వలేదు. ఒక్క క్షణాన్నీ వృథా కానివ్వలేదు. తెలుగు నేలపై విప్లవ సౌందర్యాన్ని ఆవిష్కరించి పాదయాత్ర పూర్తి చేశారు. పుడమి తల్లి పురిటి నొప్పుల్ని చూశాడు. యువత కలల మేఘమై కురిశాడు. నదిలా పారాడు. నెర్రెలీనిన నేల గుండెలపై రాలిన వాన చినుకు ప్రజల గుండెల్లో నిలిచారు. ఆయన లక్ష్యం ముందు లక్ష సవాళ్లు ఉన్న లెక్క చేయలేదు. చరిత్ర గుర్తు పెట్టుకునే విజయాన్ని అందించడంలో నారా లోకేష్ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు.

## బీసీల ఐక్యతతో కూటమికి భారీ విజయం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎన్డీఏ కూటమి, జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు భారీ విజయం బీసీల ఐక్యతతోనే సాధ్యమైందని, ఇంతటి విజయానికి కృషిచేసిన ప్రజలందరికీ తెలుగుదేశం పార్టీ బీసీ సాధికారక సమితి కమిటీ సభ్యులు జగన్నాథం, విశ్వబ్రాహ్మణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేజర్ల మనోహర్ ఆచారి కృతజ్ఞతలు తెలిపారు. గురువారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆముదాల తులసి దాస్ తో కలిసి మాట్లాడారు. తిరుపతిలో 55 శాతంకు పైగా వెనుకబడిన తరగతులకు చెందిన కులాలు సమైక్యతతో ప్రణాళికాబద్ధంగా ఎన్నికల విధుల్లో పనిచేశామని, ఆ ఫలితమే ఆరనికి మంచి మెజారిటీ వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరిన నేపథ్యంలో బీసీలకు రక్షణ చట్టం, బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్, నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత వంటి అంశాలను అధిష్టానం అమలు చేయడానికి కార్యచరణ చేస్తోందన్నారు. రాబోవు రోజుల్లో తిరుపతి అభివృద్ధికి కట్టుబడి పని చేస్తామని హామీ ఇచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో జోన్ ఫోర్ బాధ్యులు అంబూరు సింధుజ, సత్తు మధుసూదన్ యాదవ్, జ్యోతి కుమార్, అశోక్ కుమార్, రామారావు, రామచంద్ర చారి, సుబ్బు, రమేష్, రవి పాల్గొన్నారు.




## 17 నుంచి శ్రీపద్మావతి అమ్మవారి వార్షిక తెప్పోత్సవాలు

**- ఆర్జితసేవలు రద్దు చేసిన టీటీడీ**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జూన్ 17 నుంచి 21వరకు ఐదు రోజులు పాటు తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి వార్షిక తెప్పోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. తెప్పోత్సవాల సందర్భంగా ప్రతిరోజు సాయంత్రం 6.30 గంటల నుండి రాత్రి 7.30 గంటల వరకు అమ్మవారు పద్మసరోవరంలో తెప్పలపై విహరించి భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ ఉత్సవాల్లో శ్రీఅలమేలు మంగమ్మ పద్మసరోవర తీరంలో పాంచరాత్ర ఆగమపూజలు అందుకుని భక్తులను అనుగ్రహిస్తారు. ప్రతి సంవత్సరం అమ్మవారికి జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి నుండి పౌర్ణమి వరకు రమణీయంగా తెప్పోత్సవాలు నిర్వహిస్తారు. ఈ తెప్పోత్సవాల్లో పాల్గొన్న భక్తులకు తిప్పలు, సంసార దుఃఖాలు తొలగి, మోక్షం సిద్ధిస్తుంది. పద్మసరస్సులో బంగారు పద్మం నుండి ఆవిర్భవించిన అలమేలు మంగ జీవకోటికి మాతృమూర్తిగా మారి భవజలధిలో మునిగిపోకుండా రక్షించి, సర్వసౌఖ్యాలు ప్రసాదిస్తారని తెప్పోత్సవాల అంతరార్థం. 17న మొదటి రోజు రుక్మిణి, సత్యభామ సమేత శ్రీకృష్ణస్వామి, రెండో రోజు శ్రీసుందరరాజస్వామి, చివరి మూడు రోజులు శ్రీపద్మావతి అమ్మవారు తెప్పలపై విహరిస్తారు. చివరి మూడు రోజుల పాటు పద్మసరోవరంలోని నీరాడ మండపంలో మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 4.30 గంటల వరకు అమ్మవారికి స్నపనతిరుమంజనం నిర్వహించనున్నారు. జూన్ 20న అమ్మవారికి రాత్రి 8.30 గంటలకు గజవాహనం, 21న రాత్రి 8.30 గంటలకు గరుడ వాహనసేవ నిర్వహిస్తారు. తెప్పోత్సవం అనంతరం ప్రతిరోజు ఆలయ మాడ వీధుల్లో అమ్మవారిని ఊరేగింపు నిర్వహిస్తారు.

**ఆర్జితసేవలు రద్దు....**

తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి వార్షిక తెప్పోత్సవాలు కారణంగా అమ్మవారి ఆలయంలో ఐదు రోజుల పాటు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, జూన్ 21న లక్ష్మీ పూజను రద్దు రద్దు చేస్తున్నట్లు టీటీడీ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు, దాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతి రోజూ ఆధ్యాత్మిక, భక్తి సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, కోలాటాలు నిర్వహించనున్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న టీడీపీ ఎమ్మెల్యేలు




తిరుమల, మేజర్‌న్యూస్: తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని తిరుపతి జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, నగరి టీడీపీ ఎమ్మెల్యే భాను ప్రకాష్ వేర్వేరుగా కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపి విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా.... ఆలయ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల తిరుపతి జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ తిరుమల తిరుపతి పవిత్రతను కాపాడుతామన్నారు. తిరుపతి అభివృద్ధిపై పవన్ కళ్యాణ్, చంద్రబాబుకి అవగాహన వుందని తెలిపారు. వారి సహకారంతో తిరుపతిని అభివృద్ధి పథంలో నడిపిస్తామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే భాను ప్రకాష్ మీడియాతో మాట్లాడుతూ ప్రజలంతా ఏకమై రాష్ట్రని కాపాడుకోడానికి టీడీపీకి పట్టంగట్టారన్నారు. ప్రజలు మాపై పెద్ద బాధ్యత పెట్టారన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో రాష్ట్రాని చంద్రబాబు నడిపిస్తారని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. ప్రధానిగా మోదీ ప్రమాణ స్వీకారం అనంతరం చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారం 9వ తేదీ చేపట్టనున్నట్లు తెలిపారు. ఎన్డీఏ కూటమిలో ప్రధాన భాగస్వామిగా టీడీపీ ఉండటంతో రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని అన్నారు.

**శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు**

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. గురువారం ఉదయం విఐపి విరామ సమయంలో చిత్తూరు మాజీ ఎమ్మెల్యే సీకే బాబు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ లు వేర్వేరుగా కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా.... ఆలయ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు.




## రాష్ట్ర ప్రజల తీర్పు చారిత్రాత్మకం

**- రాష్ట్ర అభివృద్ధి నారా చంద్రబాబు నాయుడు**

2024 సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్ర ప్రజలు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ వెంకటిల పేర్కొన్నారు. గురువారం నగరం లోని స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్రంలో జరిగిన అరాచక విధ్వంస పాలనకు దోపిడి ప్రతిపక్షాల నాయకులు క్యాడర్ ప్రజలు బడుగు బలహీన వర్గాలపై చేసిన దాడులు అక్రమ కేసులు పౌరుల స్వేచ్ఛను హరించడం ప్రజల ఆస్తులకు రక్షణ లేకపోవడం విపరీతంగా పన్నులు , ధరలు పెంచి ప్రజలమీద విపరీతంగా ఆర్థిక భారం మోపడంతో రాష్ట్ర అభివృద్ధి లేకపోవడం పెట్టుబడులు, సంస్థలు, పరిశ్రమలు రాకపోవడం, ఉన్నవాటిని వెళ్ళకొట్టడం, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లేకపోవడం, సంక్షేమ పథకాలలో కోతలు, లబ్ధిదారుల సంఖ్యలో కోతలు పెట్టి పథకాలను దూరం చేయడం తో పాటు విపరీతంగా పెరిగిపోయిన అవినీతి , ఉద్యోగులు, అన్ని వర్గాలపై పెరిగిపోయిన వేధింపులు ,రాజధాని లేకుండా చేయడం తో అన్ని వర్గాల ప్రజలు తీవ్రం గా జగన్ ప్రభుత్వాన్ని వ్యతిరేకించారన్నారు. కావున ప్రజలు ఓటు రూపం లో ప్రజావ్యతిరేక ప్రభుత్వానికి గట్టి గుణపాఠం చవి చూపరన్నారు. తీవ్రంగా నష్టపోయిన రాష్ట్రం ను అభివృద్ధి చేయాలన్న, ప్రజాపాలన రావాలంటే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి ని చేయాలనే ద్యేయం తో ప్రజలు స్వచందంగా ప్రజలు ముందుకువచ్చి జగన్‌కు, వైకాపా కు వ్యతిరేకం గా కూటమి అభ్యర్థులకు అనుకూలంగా ఓట్లు వేసి భారీ మెజారిటీ తో గెలిపించారు. ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసే కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## బీసీల ఐక్యతతో కూటమికి భారీ విజయం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎన్డీఏ కూటమి, జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు భారీ విజయం బీసీల ఐక్యతతోనే సాధ్యమైందని, ఇంతటి విజయానికి కృషిచేసిన ప్రజలందరికీ తెలుగుదేశం పార్టీ బీసీ సాధికారక సమితి కమిటీ సభ్యులు జగన్నాథం, విశ్వబ్రాహ్మణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేజర్ల మనోహర్ ఆచారి కృతజ్ఞతలు తెలిపారు. గురువారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావే శంలో ఆముదాల తులసి దాస్ తో కలిసి మాట్లాడారు. తిరుపతిలో 55 శాతంకు పైగా వెనుకబడిన తరగతులకు చెందిన కులాలు సమైక్యతతో ప్రణాళికాబద్ధంగా ఎన్నికల విధుల్లో పనిచేశామని, ఆ ఫలితమే ఆరనికి మంచి మెజారిటీ వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరిన నేపథ్యంలో బీసీలకు రక్షణ చట్టం, బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్, నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత వంటి అంశాలను అధిష్టానం అమలు చేయడానికి కార్యచరణ చేస్తోందన్నారు. రాబోవు రోజుల్లో తిరుపతి అభివృద్ధికి కట్టుబడి పని చేస్తామని హామీ ఇచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో జోన్ ఫోర్ బాద్యులు అంబూరు సింధుజ, సత్తు మధుసూదన్ యాదవ్, జ్యోతి కుమార్, అశోక్ కుమార్, రామారావు, రామచంద్ర చారి, సుబ్బు, రమేష్, రవి పాల్గొన్నారు.

## రాయలసీమ నుండి బలిజలకు మంత్రి పదవి ఇవ్వాలి



**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** రాయలసీమ నుండి రాష్ట్ర మంత్రి వర్గంలో ఒకరికి చోటు కల్పించాలని బలిజ సేవా సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం చిత్తూరు ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బలిజ సంఘం జిల్లా అధ్యక్షులు ఓ ఏం రాందాస్ , ఉపాధ్యక్షులు విశ్వనాథ్, ఆరని తులసిరాం, కార్యదర్శి రెడ్డప్ప బాలాజీ లు మాట్లాడుతూ మే 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో, జూన్ 4వ తేదీ వెలువడ్డ కౌంటింగ్ ఫలితాల్లో టిడిపి కూటమి అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో గెలిచినందుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. టిడిపి కూటమి పార్టీ గెలవడానికి బలిజ సంఘం నాయకులు అధిక కృషిచేసి సహాయ సహకారాలు అందజేశారన్నారు. ఈ నేపథ్యంలో రాయలసీమలో ఇద్దరు బిసి ఎమ్మెల్యేలు గెలిచారని, ఇందులో ఒకరికి మంత్రివర్గ విస్తరణలో చోటు కల్పించాలని కోరారు. ముఖ్యంగా బలిజ కులస్తులైన తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులకు మంత్రి పదవిని కేటాయించాలని నారా చంద్రబాబు నాయుడును పవన్ కళ్యాణ్ ను మీడియా ముఖంగా కోరారు. ఈ మీడియా సమావేశంలో నాయకులు వరదరాజులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల వార్షికోత్సవం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాల 63వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం సాయం త్రం కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్లు అసోసియేట్ డీన్ డాక్టర్ జి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ వార్షికోత్సవ వేడుకలు ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాల య విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ పి.సాంబశివ రావు అధ్యక్షతన జరుగుతాయ న్నారు. కళాశాల వేడుకలకు ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకు లపతి డాక్టర్ ఆర్ శారద జయలక్ష్మి దేవి, డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ జి.కరుణాసాగర్, కర్ణాటక రాష్ట్రం తుముకూరు జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ కెవి అశోక్, వ్యవసాయ వర్సిటీ పాలకమండలి సభ్యులు డాక్టర్ పివి సత్య గోపాల్, హైదరాబాద్ కెనరా బ్యాంక్ జనరల్ మేనేజర్ బి.చంద్ర శేఖర్, తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ సి. రమణ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు డీన్ తెలిపారు. వేడుకలు సందర్భంగా కళాశాల విద్యార్థులు వివిధ సాంస్కృతిక సంగీత, నృత్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో స్థిరపడిన కళాశాల పూర్వ విద్యార్థులను కూడా ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు కళాశాల అధికారులు వివరించారు.

## రామచంద్రాపురంలో కుండపోత వర్షం



**రామచంద్రాపురం, మేజర్‌న్యూస్:** రామ చంద్రపురంలో గురువారం సాయంకాలం నెత్త కుప్పం, అనుప్పల్లి పంచాయతీలలో ఉరుములతో మెరుపులతో కూడిన కుండపోతు వర్షం కురిసింది. దీంతో మండల కేంద్రంలోని రోడ్లు వీధులు జలమయమయ్యాయి, వాగులు వంకలు పొంగి ప్రవహించాయి చిన్నచిన్న కుంటలు మీరు చేరడంతో రైతులకు ఆనంద వ్యక్తం చేస్తున్నారు. వాహన చోదకులకు రోడ్లపై గుంతలలో నీరు చేరడంతో వాహన సేవకులకు గుంతలు కనిపించకు పోవడంతో చానా ఇబ్బందులు పడ్డారు.

## తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డ్ మెంబర్ పదవికి షేక్ అబ్దుల్ రాజీనామా

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాల ప్రజా తీర్పును గౌరవిస్తూ తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డ్ మెంబర్ పదవికి రాజీనామా చేస్తున్నానని వరదయ్యపాలెంకి చెందిన షేక్ అబ్దుల్ తెలిపారు.ఈ రాజీనామాను వైఎస్ఆర్సిపి రాష్ట్ర మైనారిటీ అధ్యక్షులు వి ఖాదర్ బాషాని ఆమోదించవలసిందిగా కోరినట్టు అబ్దుల్ తెలిపారు. తన పదవీకాలంలో తనకు సహకరించిన, మద్దతును అందించిన అధికారులకు,ముస్లిం మైనార్టీ సోదరులకు,నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా అబ్దుల్ కృతజ్ఞతలు తెలిపారు.

## గవర్నర్ సిపి. రాధాకృష్ణన్‌తో బిజెపి నేత కోలా ఆనంద్



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఝార్కండ్ రాష్ట్ర గవర్నర్, తెలంగాణా పాండిచ్చేరీ రాష్ట్రాల ఇంచార్జ్ గవర్నర్. పి. రాధాకృష్ణన్‌ని ఢిల్లీలో వారి నివాసంలో కలసి తిరుపతి తిరుమల దేవస్థాన శేషవస్త్రం కప్పి, తీర్థ ప్రసాదాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను గురించి వాకబు చేసి తగు సమా చారాన్ని కోలా ఆనంద్‌తో చర్చించారు. అనంతరం కోలా ఆనంద్ యొక్క ప్రజాసేవా గురించిన జనస్పందన కొనియాడుతూ మీకు మంచి భవిష్యత్తు ఉంటుందని గవర్నర్ రాధాకృష్ణన్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

## సచివాలయాల ఇన్చార్జి పదవికి తిరకాల మల్లికార్జున్ గౌడ్ రాజీనామా



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ వైయస్సార్సీపి పార్టీ నాపై నమ్మకం ఉంచి ఇచ్చిన బాధ్యతలను చిత్తశుద్ధితో అంతఃకరణ శుద్ధితో నీతిగా నిజాయితీగా నిర్వహించాను. 2024 ఎన్నికల్లో ప్రజా దేవుళ్ళ ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ నా పదవికి రాజీనామా చేస్తున్నాను. నారాజీనామాను రాష్ట్ర పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి. రాష్ట్ర కోఆర్డినేటర్ శివశంకర్ రెడ్డి, బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆమోదించవలసినదిగా తిరకాల మల్లికార్జున గౌడ్ ఒక ప్రకటనలో కోరారు.

## సూళ్లూరుపేట నియోజకవర్గం తొలి మహిళా శాసన సభ్యురాలు నెలవల విజయశ్రీ

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట శాసనసభ్యునిగా, ఎంపీగా, గతంలో విజయం సాధించిన సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం కుమార్తె నెలవల విజయ శ్రీ సూళ్లూరుపేట నియోజకవర్గ చరిత్రలో మొట్టమొదటి మహిళా శాసన సభ్యురాలిగా చరిత్ర సృష్టించిందని నాయుడుపేట మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మైలారి శోభారాణి దంపతులు పేర్కొన్నారు. నాయుడుపేట మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ మైలారి శోభారాణి, రాజశేఖర్ దంపతులు గురువారం ఆమె స్వగృహంలో మర్యాద పూర్వకం గా కలిసి శాలువాలు కప్పి,పుష్ప గుచ్చాలు అంద జేసి, స్వీట్ తిని పించి విజయోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గ చరిత్రను తిరగరాస్తూ అతిచిన్న వయసు లోనే భారీ మెజార్టీతో గెలుపొంది సూళ్లూరుపేట తొలి మహిళ ఎమ్మెల్యేగా ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఆమె తండ్రి నెలవల సుబ్రహ్మణ్యం ఆశయాలకు అనుగుణంగా రాజకీయ ప్రవేశం చేసి సూళ్ళురుపేట నియోజక వర్గన్ని అభివృద్ధిబాట పట్టిస్తారని తెలిపారు. చంద్రబాబు నాయుడు క్యాబినెట్లో మంత్రి పదవి వరించాలన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

## తిరుపతి క్లస్టర్‌కు 8.78 లక్షలు ఆర్థిక సాయం




ఆర్థిక సహాయం నిధులు అందుకుంటున్న యూనివర్సిటీ అధికారులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** తిరుపతి క్లస్టర్ కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఏపీఎస్సీహెచ్ ఈ నుంచి రూ.8 లక్షల, 78 వేల ఆర్థిక సహాయం లభించింది. శ్రీపద్మావతి మహిళా విశ్వ విద్యాలయం, ఐఐటి, ఐఐఎస్, ఈఆర్ క్యాంపస్ లు ద్రవిడ విశ్వవిద్యాలయం, కుప్పం ఆధ్వర్యంలో జీవ వైవిధ్య పరిరక్షణ కోసం క్యాంపస్ బయోడైవర్సిటీ రిజిస్టర్ల సృష్టి" అనే పరిశోధన ప్రాజెక్టు చేపట్టనున్నారు. ఈ మేరకు గురువారం ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ – ఎపిఎస్ సిహెచ్ నుండి రూ.8,78,000 ఆర్థిక సహాయం అందజేసింది. ఆర్థిక సహాయం నిధులను ఎస్ పీఎంవీవీ వైస్ చాన్స్ లర్ ప్రొఫెసర్ డి.భారతి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రజని ఇంటర్ ఇన్ స్టిట్యూషనల్ కొలాబరేషన్స్ (ఐఐసీ) డైరెక్టర్ ప్రొఫెసర్ డీఎం మమత, ప్రాజెక్టు ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ (కోపీఐలు) డాక్టర్ రాబిన్ విజయన్, ఐఐఎస్ ఈఆర్ బయాలజీ విభాగం డాక్టర్ రాబిన్ విజయన్, ఐఐటీ సివిల్ అండ్ ఎన్విరాన్ మెంటల్ ఇంజినీరింగ్ విభాగం డాక్టర్ ప్రసన్న, వెంకటేశ్, సంపత్, ఐఐఎస్ఈఆర్ బయాలజీ విభాగం డాక్టర్ నందిని రాజమణి, డాక్టర్ రాజా బండి, ద్రవిడ విశ్వవిద్యాలయం విద్యా విభాగం డాక్టర్ వి.మెర్సీజ్యోతి, ద్రవిడ విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ విభాగం డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి, సద్దాల ఏపీఎస్సీహెచ్ఈ నుంచి నిధులు అందుకున్నారు.

## మమతలు పంచే తల్లులు కావాలి అంగన్వాడీలు: ఐసిడిఎస్ పిడి అన్నా జయలక్ష్మి

**పుత్తూరు/పిచ్చాటూరు, మేజర్ న్యూస్:** ప్రతి అంగన్వాడీ కార్యకర్త ఆయాలు ప్రాథమిక విద్యను అభ్యసించే చిన్నారులకు మమతలు పంచే తల్లులు గా కొనసాగాలని అప్పుడే ప్రభుత్వం ఆశించిన ఫలితం వస్తుందని శ్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ అన్న జయలక్ష్మి



గర్భినులకు పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న ఐసిడిఎస్ పిడి జయలక్ష్మి

పేర్కొన్నారు. గురువారం పిచ్చాటూరు మండలంలోని అడవి కండ్రిగ, గజ సింగరాజపురం, ఎస్ ఎస్ బి పేట, గోవర్ధనగిరి, ఏలూరు, కుప్పం కండ్రిగ, నారాయణరాజు కండ్రిగ అంగన్వాడీ కేంద్రాలను పిడి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు అందుతున్న పౌష్టిక ఆహారం పై గ్రామస్తులతో అడిగి ఆరా తీశారు, ప్రతి అంగన్వాడీ కేంద్రం నుండి పెరటి తోటల పెంపకం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని లబ్ధిదారులకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. రిజిస్టర్లు తనిఖీ చేసి కార్యకర్తల పనితీరుపై సంతృప్తి వ్యక్తపరిచారు. రాష్ట్రంలోనే తిరుపతి జిల్లా అంగన్వాడీ కేంద్రాలు ఆదర్శ కేంద్రాలుగా నెంబర్ వన్ స్థానం సాధించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిడిపిఓ శోభారాణి, సూపర్వైజర్ మారెమ్మ అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు పిల్లల తల్లిదండ్రులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా ఇంత భారీ మెజారిటీ అందించిన ప్రజలకు ధన్యవాదాలు

### -తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు ఎ.యం.రంగనాథ్



**వి.కోట, మేజర్‌న్యూస్:** వి.కోట మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ గడిచినా ఐదు సంవత్సరాలు రాష్ట్రంలో అరాచక పాలన భరించలేక ప్రజలు తెలుగుదేశం పార్టీని ఇంత భారీ మెజార్టీ తీసుకుని వచ్చిన.ప్రతి ఒక్కరి ఓటర్లకు, పార్టీ నాయకులుకు, కార్యకర్తలుకు, అభిమానులకు రుణపడి ఉంటామని తెదేపా అధ్యక్షుడు ఎ.యం.రంగనాథ్ సంతోష వ్యక్తం అన్నారు. గతంలో వై.సిపి ప్రభుత్వం మాపై చేసిన దాడులను, అవమానాలను. ఎదుర్కోవాల్సి వచ్చిందని, కానీ ఇప్పుడు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందని మేము మీరు చేసినట్ల మేము తప్పుడు పనులు చేయము. రాజకీయం అంటే కేవలం ప్రజలకు సేవ చేయాలే గాని. ఇలా నాయకులపై తప్పుడు కేసులు పెట్టడం వైసిపికే ఉంటుందని అన్నారు. టిడిపి కార్యకర్తలు నాయకులకు మా యొక్క సలహాలు ఏమంటే దయచేసి మీ గ్రామాల్లో ఎక్కడ గాని అరాచకాలు, దాడలు చేయకండి ఎందువలన అంటే మన తెదేపా పార్టీ క్రమశిక్షణ గలిగిన పార్టీ అని రాంబాబు నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చౌడప్ప.ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ గౌడ, మండల యూత్ అధ్యక్షుడు దిరాజ్, శబరిష్, మాజీ ఎంపీటీసీ నారాయణస్వామి, పాలు వెంకటరమప్ప, యల్ఐసి రాము, హరినాథ్ రెడ్డి, ముమ్మదేర్లపల్లి నాగరాజ్, సుబ్రహ్మణ్యం శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్వీ ప్రసాద్‌కు ఆర్కాట్ కృతజ్ఞతలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎన్డీఏ కూటమి భారీ విజయంతో అధికారంలోకి తెచ్చేందుకు కృషిచేసిన సినీ నిర్మాత ఎన్ వి ప్రసాద్ కు రాష్ట్ర బలిది సేన, జనసేన నాయకులు ఆర్కట్ కృష్ణ ప్రసాద్ కృతజ్ఞ తలు తెలిపారు. ఈ మేరకు గురువారం ఎన్వి ప్రసాద్ కార్యాల యంలో మర్యాదపూర్వ కలిసి ఎన్నికల విజయం పై పరస్పర కృతజ్ఞ తలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లా డుతూ ఎన్నికల ఫలితాలలో కూటమి విజయదుంధిబి మోగించిం దని, ముఖ్యంగా తిరుపతిలో ఆరణి శ్రీనివాసులు అత్యధిక మెజారిటీ రావడానికి అన్ని వర్గాలు ప్రజలు కృషి చేశారన్నారు. నిర్మాత ఎన్వీ ప్రసాద్ మాట్లాడుతూ తిరుపతి అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భారీ మెజా రిటీ రావడం ఆనందంగా ఉందని,



సమాజసేవకుడు ఆర్కాట్ కృష్ణప్ర సాద్ లాంటి వ్యక్తులు పార్టీకి చాల అవసరమని అందుకు జనసేనలోకి యువత ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా బలిజసేన కార్యవర్గం ఎన్వీ ప్రసాద్ ను పుష్పగుచ్చం అందించి శాలువాతో శ్రీవారి పటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో జనసేన, బలిజసేన నాయకులు బెల్లంకొండ సురేష్, చేరుకుల నీలాద్రి, సురేష్, బాసికర్ల రఘు, వినయ్ సభ్యులు పాల్గొన్నారు.

## నెలవల కలిసిన తెదేపా నాయకులు

**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం ను మండలంలోని పెన్నెపల్లి గ్రామానికి చెందిన తెదేపా నాయకులు నాయుడుపేట లోని వారి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్.డి.ఏ కూటమి అభ్యర్థి నెలవల విజయ్ శ్రీ అధ్యదిక మెజారిటీతో గెలిచిన సందర్బంగా వారికి అభినందనలు తెలిపారు.అనంతరం శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు గాలి రమేష్ నాయుడు,ఏడుకొండలు, వెంకటసుబ్బయ్య, పెంచలయ్య, సుమన్, నవీన్, హర్ష,విజయ్, చంటి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తి నియోజకవర్గం ఓటర్లకు కృతజ్ఞతలు

**- మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలకు ఓటర్లకు శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం వైయస్సార్ పార్టీ శ్రేణులకు, నాయకులకు, కార్యకర్తలకు, ఓటర్లకు ప్రతిరోజు అందుబాటులో ఉంటానని తెలిపారు. నన్ను ఒకసారి ఎమ్మెల్యేగా గెలిపించి. రెండవసారి నాకు ఓట్లు వేసిన ఓటర్లకు అన్ని అన్ని రకాలుగా సేవలు చేస్తూ. వైయస్సార్ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

## ఆలయానికి లక్ష రూపాయలు విరాళం



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కొల్లాగుంట గ్రామంలో వెలసిన ద్రౌపది సమేత ధర్మరాజుల తిరునాళ్ల కార్యక్రమంలో భాగంగా ఆలయ అభివృద్ధి పనులకు మండల పరిధిలోని గోపి శెట్టి పల్లి గ్రామానికి చెందిన డాక్టర్ పలని మొదలియార్ లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా రాత్రి మహా భారత నాటకం కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు పలని రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులకు గొడుగులను వితరణ




**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం ఎడ్యుకేషనల్ సొసైటీ, కుప్పం లయన్స్ క్లబ్ వారి తరఫున కుప్పం పట్టణంలోని చిరు వ్యాపారులకు గొడుగులను వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుప్పం ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ లైన్స్ క్లబ్ సభ్యులు డా. సునీల్ రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా కుప్పం ప్రాంతంలోని చిరు వ్యాపారులకు కుప్పం బీసీఎన్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ వారి సహకారంతో సేవా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ వస్తున్నామని అందులో భాగంగానే 20వేల రూపాయల విలువగల 20 గోడుగులను చిరు వ్యాపారులకు అందించడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా లయన్స్ క్లబ్ రీజనల్ చైర్పర్సన్ డా. ఎ. మహేష్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో కుప్పం ప్రాంతంలో ఎప్పుడు ముందుండే బీసీఎన్ ట్రస్ట్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో కుప్పం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు ప్రసాద్, పీజీ సెల్వం, సెంథిల్, సుబ్రహ్మణ్యం, చరణ్, లెనిన్, కుప్పం ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ గంగాధర్, కుప్పం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## వినుత కోటా నాదెండ్ల మనోహర్‌కు శుభాకాంక్షలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తెనాలి ఎమ్మెల్యే జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ని తెనాలిలో వారి నివాసంలో ఎమ్మెల్యేగా బారీ మెజారిటీ తో గెలిచినందుకు జనసేన పార్టీ 21/21 స్థానాల్లో 100 శాతం విజయం సాదించిన సందర్భంగా శ్రీకాళహస్తి జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకాళహస్తిలో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బారీ విజయం. తిరుపతి ఎన్నికల సమన్వయ కర్తగా అభ్యర్థి విజయానికి కృషి చేసినందుకు వినుత కోటా, చంద్రబాబు కోటాను మనోహర్ అభినందించారు.

## ఏఎంసీ చైర్మన్ రాజీనామా

**పలమనేరు, మేజర్ న్యూస్:** తన వ్యక్తిగత కారణాల వలన గత వైసిపి ప్రభుత్వంలో ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుత ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం ఓటమి చెందడంతో ఆయన తన రాజీనామా లేఖను పలమనేరు మార్కెట్ కమిటీ సెక్రటరీ వి.సంజీవ్ కుమార్‌అందించారు.

## ఎమ్మెల్యేకి తొండమాన్ పురం టీడీపీ నాయకుల శుభాకాంక్షలు



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మెజార్టీతో గెలిచినందుకు తొండమాన్ పురం పంచాయతీ ఎగువవీధి గ్రామ టీడీపీ నాయకులు కే హరికృష్ణ రెడ్డి. మాదాసు రమేష్. కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బొజ్జలకు శుభాకాంక్షలు - తెలుగుదేశం నేత ఎం సుబ్బయ్య



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జనసేన, బిజేపి 164 సీట్లలతో అధికారం చేపట్టిన శుభ సందర్బంగా బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి శ్రీకాళహస్తిలోగెలిచి విజయపతాకం ఎగర వేసిన శభ సంధర్బంగా యం.సుబ్బయ్య తిరుపతి పార్లమెంటు యస్.టి.సెల్.అధ్యక్షులుకు శుభాకాంక్షలు తెలిపారు.

# తోపుచేనులో చోరీ.. మహిళకు కాళ్ళు చేతులు కట్టేసి దాడి

**- 40 గ్రాముల తాళి బొట్టు, రూ.1.30 లక్ష 30లు నగదు చోరీ**
**- దొంగలను వెంటాడి ఒకరిని పట్టుకున్న గ్రామస్తులు**

**శాంతిపురం మేజర్ న్యూస్ :** మండలంలోని తోపుచేను గ్రామంలో గుర్తు తెలియని ఆరుగు వ్యక్తులు బుధవారం అర్ధరాత్రి ఇంట్లో చొరబడి ఒంటరిగా ఉన్న మహిళపై దాడి చేసి కాళ్ళు చేతులు కట్టేసి మెడలో ఉన్న 40 గ్రాముల బంగారు తాళి బొట్టు, లక్ష 30 వేల రూపాయిలు నగదును, ఒక ద్విచక్రవాహనం (స్కూటీ) సినీ పక్కీలో దోచుకెళ్లారు. బాధితరాలు షర్మిల తెలిపిన వివరాలు ప్రకారం తోపుచేను గ్రామానికి చెందిన యువరాజు అలియాస్ పళని తన వ్యవసాయ పొలాల వద్దనివాసం ఉన్నారు. ఇంటి యజమాని యువరాజు వృత్తి రిత్యా సింగుపూర్లో ఉన్నాడు ఇంట్లో ఆయన భార్య షర్మిల, కుమార్తెలు కావ్య, మనుప్రియ, కుమారుడు తనీష్ లు ఉంటున్నారు. పెద్ద కుమార్తె కావ్య ఉద్యోగ రిత్యా బెంగుళూరులో ఉంటుంది. కుమారుడు తిరుపతిలో చదుతున్నాడు. చిన్న కుమార్తె తమిళనాడులో డిగ్రీ చదువుతుంది. కళాశాలలకు సెలువు కావడంతో వారు ఇంటింకి వచ్చారు. రోజులాగే ఇంటి కాంపౌడ్ గేటుకు తాళాలు వేసి ద్విచక్ర వాహనములో బండి తాళాలు అందులోనే ఉంచి బయటే పెట్టేవారు. బుధవారం కూడా అలాగే బండిని బయట పెట్టి కుమారుడు తనీష్ ఇంటి మిద్దెపైన ఉన్న రూమ్లో ఉన్నాడు. అర్ధరాత్రి తలుపు తట్టడంతో కొడుకు అనుకొని ఇంటి తలుపులు తిసింది. మొహానికి ముసుగులు, చేతులకు తొడుగులు దరించిన ఆరు మంది దుండుగులు ఒక్క సారిగా ఇంట్లోకి చోరబడ్డారు. ఆమె మెడ పట్టుకుని నోట్లో గుడ్డ కుక్కి కాళ్ళు చేతులు కట్టేశారు. వారి వద్ద నుండి తప్పించుకునే ప్రయత్నం చేయడంతో వారు ఆమెపై దాడి చేశారు. వారి వద్ద ఉన్న కత్తులు, రాడ్లు మెడలో ఉన్న 40 గ్రాములు బంగారు తాళి బొట్టు లాక్కొన్నారు. తరువాత బీరువాలోని 130 వేలు రూపాయిలు నగదును తీసుకున్నారు. దుండగులు చేస్తున్న శబ్దానికి రూములో నిద్రిస్తున్న కుమార్తె మనుప్రియ లేచి చూడగా దుండగులు కనిపించారు. భయంతో తన రూముకి వెళ్లి గడి వేసుకుంది. దుండుగులు కూడా యువతి ఉన్న రూమికి బయట నుండి గెడియ పెట్టారు. వెంటనే మిద్దెపైన ఉన్న తమ్ముడు తనీష్కు ఫోన్ చేసింది, అతను కిందికి వచ్చె సరికి దుండుగులు వారి ద్విచక్ర వాహనాలతో పాటు షర్మిల స్కూటీ బండిని తస్కరించారు. తనీష్ ఇంట్లో దొంగలు పడ్డారు అని గట్టిగా కేకలు వేయడంతో పాటు రాళ్ళబూదుగూరు పోలీసులకు సమాచారం ఇచ్చారు. కేకలు విన్న చుట్టుపక్కల బందువులు, గ్రామస్తులు పరుగున ఇంటి వద్దకు చేరుకొన్నారు. దారిలో వారు వెళ్ళుతున్న బండ్లను గ్రామస్తులు, బందువులు వెంబడించారు. కొంత దూరం వెళ్లిన దుండగులు ఒక్కొక్కరు ఒక దిక్కున వెళ్లి పోయారు గ్రామస్తులు కూడా ఒక్కొక్కరు ఒక్కొక్కరిని వెంబడించారు. అందురు తప్పించుకున్నారు. వారిలో ఒక్కడు మాత్రం దండికుప్పం సబ్ స్టేషన్ వద్ద పట్టుబడ్డాడు. అతని పట్టుకుని విచారిస్తుండగా సమాచారం తెలుసుకున్న రాళ్ళబూదుగూరు ఎస్సై సుమన్ తన సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. తన వద్ద ఉన్న బ్యాగ్ను చెక్ చేయగా అందులో పెద్ద పెద్ద రాడ్లు, కత్తులు, బీరువాలు, తలుపులు తెరిచే రాడ్లు ఉన్నాయి. వెంటే అతన్ని పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్కు తరలించారు. దుండుగుల చేతిలో గాయపడిన షర్మిలను ఆసుపత్రికి తరలించారు. గురువారం కుప్పం రూరల్ సిఐ ఈశ్వర్రెడ్డి, ఎస్సై సుమన్ తన సిబ్బందితో సంఘటన స్థలంకు వెళ్లి పరిశీలించారు. సాయంత్రం చిత్తూరు క్లూస్ టీం వెళ్లి ఇంట్లో పరిశీలించారు. బాధితురాలు షర్మిల ఇచ్చిన ఫిర్యాదు మెరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సుమన్ తెలిపరు.

## విద్యుత్ తీగలు తగిలి గిరిజనులకు గాయాలు

**- జింకల వేట కోసం విద్యుత్ తీగలు ఏర్పాటు చేస్తున్న వేటగాళ్లు**
**- పట్టించుకోని అధికారులు**



**నాయుడుపేట, మేజర్ న్యూస్:** మండలంలోని శ్రీనివాస పురంలో గురువారం ఉదయం శ్రీనివాసపురం కు చెందిన గిరిజనులు వేటగిరి. బద్రి, తుపాకుల అంకయ్య లు చేపల వేట కోసం అటవీ ప్రాంతంలో వెళ్లగా జింకల వేట కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు తగిలి తీవ్రంగా గాయపడ్డారు. వీరి ప్రధాన జీవనం ఆధారం చేపల వేట. శ్రీనివాపురం అటవీ ప్రాంతంలో ఉన్న చెరువు, నీటి గుంటల లో చేపల వేట కు వెళ్ళుతుంటారు. శ్రీనివాపురం ఆనుకోని పెళ్లకూరు మండల రోశనూరు గ్రామం ఉంది. ఈ గ్రామస్తులు గత కొంతకాలంగా అటవీ ప్రాంతంలో జింకల వేట మొదలు పెట్టారు. జింకల ను అటవీ ప్రాంతంలో విద్యుత్ తీగలు ఏర్పాటు చేసి వాటి షాక్ కు గురైన జింకలను పట్టుకొని మాంసం అధిక రెట్లకు అమ్మి, వాటి చర్మలను ఇతర రాష్ట్రలకు తరలించి విక్రయించి జల్సాలు చేసుకొంటున్నారు. ఈ సమాచారం తెలిసిన పోలీసులు గానీ అటవీశాఖ అధికారులు గానీ మరి ఇతర అధికార్లు ఎవరు కూడ పట్టించుకోక పోవడంతో రోజు రోజుకు వేటగాళ్లు రెచ్చిపోతున్నారు. బుధవారం రాత్రి జింకల వేట కోసం అటవీ ప్రాంతంలో విద్యుత్ తీగలు ఏర్పాటు చేశారు. శ్రీనివాపురం అటవీ ప్రాంతంలో జింకల వేట ముమ్మరంగా సాగుతున్నాయి అని అధికారులకు ఫిర్యాదు చేసిన ఎవరు పట్టించుకోలేదు అని గిరిజనులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైన అధికారులు స్పందించి గిరిజనుల ప్రాణాలు కాపాడాలని స్వచ్ఛంద సేవకుడు పనబాక గంగాబాబు కోరుతున్నారు.

## శాఖల వారీగ సమీక్ష జరిపి అర్హులందరికీ న్యాయం

**- ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డినీ పలువురు అధికారులు గురువారం ఊరందరు గ్రామంలో కలిసి అభినందనలు తెలియజేస్తూ శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ తనకు ఇంతటి అఖండ మెజార్టీ చేకూర్చిన నియోజకవర్గ ప్రజలకు అదేవిధంగా ఉద్యోగులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.. ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రభుత్వ అధికారులతో వారి వారి కార్యాలయంలో సమావేశాలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజలకు అధికారులు సేవలు అందించేలా ప్రక్షాళన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. తమ యువ నాయకుడు నారా లోకేష్ ను కలిసిన వెంటనే తను ఎటువంటి పదవులను ఆశించకుండా నియోజకవర్గ ప్రజలకు మేలు చేసే విధంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం టిడ్కో గృహాలను మౌలిక వసతులు ఏర్పాటు చేసి ప్రతి ఒక్క లబ్ధిదారుడికి అందజేసే విధంగా కార్యాచరణ చేపడతామని తెలియజేశారు.

## పింకు బస్సు సేవలు సద్వినియోగం చేసుకోండి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం స్విమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్యాన్సర్ పరీక్షలను గ్రామాలలో పర్యటించే పింక్ బస్సు ద్వారా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలి అని హాస్పిటల్ వైద్యుల బృందం సూచించింది. మండలంలో కోబాక గ్రామపంచాయతీలో పాతవీరాపురం గ్రామపంచాయతీలో పింకు బస్సు ద్వారా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు. అవగాహన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా స్విమ్స్ క్యాన్సర్ హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మావతి, రేడియాలజిస్ట్ డాక్టర్ మానస, సిమ్స్ స్టాఫ్ ఏర్పేడు పిహెచ్సి వైద్యులు డాక్టర్ ఓ సురేష్ బాబు కొత్త వీరాపురం హెచ్ డబ్ల్యు సి స్టాఫ్ తదితరులు స్క్రీనింగ్ పరీక్షల్లో పాల్గొన్నారు. మహిళలలో మ మో గ్రఫీ, అల్ట్రా సౌండ్, సర్వికల్ పరీక్షలు నిర్వహించారు. అనుమానితులను పింక్ బస్సులో గుర్తించారు. కోబాక మాజీ సర్పంచ్ సూర్యనారాయణ ఈ కార్యక్రమానికి సహకరించారు. సిహెచ్ఓ కృష్ణవేణి, ఏఎన్ఎం కామాక్షి, ఆశ వర్కర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు. వీటితోపాటు సాధారణ వైద్య చికిత్సలను ఏర్పేడు పిహెచ్సి సిబ్బంది ఈ శిబిరంలో అందించారు.



# ప్రజా సేవకే నా జీవితం అంకితం

**నగర ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా భారీ విజయం**

**ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గతంలో ఎన్నడూ లేని విధంగా తిరుపతి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో విజయం అందించిన ప్రజలందరికీ సేవ చేస్తూ నా జీవితం అంకితమిస్తున్నట్లు, తిరుపతి నగర వాసులకు మహిళలకు, యువతకు, టీచర్లకు, ఉద్యోగులకు, కార్మికులకు, వ్యాపారస్తులు పేరుపేరునా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీవారి భక్తుడుగా ఆయన సన్నిధిలో ఎమ్మెల్యేగా గెలవడానికి పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు, నరేంద్ర మోదీ ఆశీస్సులతో, శ్రీవారి దయతో ఎమ్మెల్యేగా గెలుపొందాన న్నారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆరణి మొదటిసారి తన నివాసంలో ఏర్పాటుచేసిన



విలేకరుల సమావేశంలో తన ఆనందాన్ని వ్యక్తపరిచారు. తిరుపతి ఎమ్మెల్యేగా జనసేన అభ్యర్థిని గెలిపించడం పట్ల నియోజకవర్గ ప్రజలపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు ప్రత్యేక అభిమానం ఉందని తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు పవన్ కళ్యాణ్ ఆలోచనలకుతో చంద్రబాబు నాయుడు అనుభవం, నరేంద్ర మోదీ సహకారంతో కృషి చేస్తానన్నారు. అలాగే తిరుపతిలోని ప్రముఖుల నుంచి సలహాలు తీసుకుని వారిని తిరుపతి అభి వృద్ధిలో భాగస్వామ్యం చేస్తామని తెలిపారు. తిరుపతిలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తామని పునరుద్ఘాటించారు. గడిచిన ఐదేళ్ళ తిరుపతి ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని ప్రస్తుతం స్వేచ్ఛా వాయులు పీలుస్తు న్నారని చెప్పారు. గత ఐదేళ్లలో తిరుపతిలో జరిగిన అక్రమాలపై చట్టం తన పని తాను చేసుకుని పోతుందని తెలియజేశారు.

## విజయవాడకు శ్రీకాళహస్తి దేవస్థానం ఈఓ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వం మారింది. శ్రీకాళహస్తిలో కూడా టీడీపీ అధికారంలోకి వచ్చింది. తాజాగా గెలిచిన బొజ్జల సుధీర్ రెడ్డి బుధవారం దేవస్థానం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఏకపక్షంగా వ్యవహరిస్తున్న దేవస్థానం ఉద్యోగులు ఇద్దరిని తీవ్రంగా మందలించారు. ఒకరిని గోశాలకు మార్పు చేయాలని, మరొకరిని హరితా భివృద్ధికి పంపాలని ఈఓను ఆదేశించారు. అర్ధరాత్రి కార్యాలయంలో ఫైళ్లను తనిఖీ చేసిన వారిపైన, నిబంధనలకు విరుద్ధంగా తెల్లవారు జామున 4 గంటలకు ఆలయాన్ని తెరిచిన వారిపై కూడా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిపై కూడా చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు. దీంతో గురువారం ఉదయం నాగేశ్వరరావు హడావుడిగా విజయవాడ దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయానికి వెళ్లడం జరిగింది. ఆలయ పరిపాలన వ్యవహారాలపై వచ్చిన ఫిర్యాదులను గురించి వివరించడానికి వెళ్లారా లేదా ఈ నెల చివర్లో ఉద్యోగ విరమణ చేస్తున్నందున తన వివరాలను తెలుసుకోవడానికి వెళ్లారా అనేది చర్చిగా మారింది. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో శాఖల వారీగా ప్రక్షాళన జరుగుతుందని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే తెలిపారు.



## ఈవీఎంలకు పటిష్ట భద్రత

**రెవెన్యూ అధికారి బి.పుల్లయ్య**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో ఎలక్షన్స్ గోదాములో ఈవీఎంలు భద్రపరచడం జరిగిందని జిల్లా రెవిన్యూ అధికారి బి.పుల్లయ్య పేర్కొన్నారు. గురువారం సాయంత్రం రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలసి జిల్లా కలెక్టరేట్‌లోని ఎలక్షన్స్ గోదాములో సార్వత్రిక ఎన్నికల 2024లో ఉపయోగించిన ఈవీఎంలు భద్రపరచడం జరిగింది. డిఆర్ఓ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు 2024లో భాగంగా చిత్తూరు జిల్లాలో చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గం, 7అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి మే 13న పోలింగ్‌కు జూన్ 4న ఓట్ల లెక్కింపునకు సంబంధించి ఉపయో గించుకున్న ఈవీఎంలు స్థానిక జిల్లా కలెక్టరేట్‌లోని ఎలక్షన్ గోదాముల నందు చిత్తూరు పార్లమెంట్ నియోజక వర్గం 7అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబందించి వేర్వేరు గోదాములో రాజకీయ పార్టీల సమక్షంలో భద్రపరిచి గోదాములకు సీల్‌వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఈడీ ఈవీఎంల మేనేజ్మెంట్ నోడల్ అధికారిణి శ్రీదేవి, తెలుగుదేశం పార్టీ నుంచి సురేంద్ర కుమార్, వైఎస్సార్‌సీపీ నుంచి ఉదయ్, బీఎస్పీ నుంచి ఉదయ కుమార్, డీటీలు సరితా, శోభ, గిరిజ, బిందు తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయాల్లో ఆయన లెజెండ్... దేశానికి చంద్రబాబు ఆదర్శం

**కాబోయే సీఎంను కలిసిన చంద్రగిరి ఎమ్మెల్యే**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** కాబోయే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును గురువారం మంగళగిరిలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆయన తనయుడు పులివర్తి వినీల్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ ఎన్నికల్లో సంచలన విజయంతో చరిత్ర సృష్టించిన విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు అని పులివర్తి నాని పేర్కొన్నారు. రాజకీయాల్లో ఆయన లెజెండ్. ప్రత్యర్థులు సైతం గౌరవించే అరుదైన



నాయకుడు అని కొనియాడారు. చంద్రబాబు నాయుడు దేశానికి ఈ-గవర్నెన్స్ పరిచయం చేశారని, డిజిటలైజేషన్‌కు ఆద్యుడని పేర్కొన్నారు. ఐటీ విషయంలో ఏమి చేశారో, ఆయన ఘనత ఏమిటో ప్రపంచానికి తెలుసునని పేర్కొన్నారు. చంద్రబాబు కారణంగానే హైదరాబాద్‌లో ఐటీ అభివృద్ధి చెందిందన్నారు. హైదరాబాద్ వెళితే భారతదేశంలో ఉన్నామా? న్యూయార్క్ లో ఉన్నామా? అనిపిస్తుందని పేర్కొన్నారు. దేశానికే ఆదర్శంగా నిలిచిన నాయకుడు చంద్రబాబు అని అన్నారు. అటువంటి నాయకుడి పాలనలో శాసనసభ్యుడుగా ఎన్నికవడం గర్వంగా ఉందన్నారు. ఆయన ఆశీస్సులతో చంద్రగిరి అభివృద్ధికి కృషి చేస్తానని పులివర్తి నాని అన్నారు. 30 ఏళ్ల తర్వాత చంద్రగిరిలో టీడీపీ జెండా ఎగురవేసిన పులివర్తి నానిని చంద్రబాబు అభినందించారు. నీవు, నీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు పడిన కష్టం వృధా కాదని చంద్రబాబు అన్నారు. చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు.

## రావులపాడులో విజయోస్తు కార్యక్రమం

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రవాస భారతీయులు**

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మంగళవారం వెలువడిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలలో సూళ్లూరుపేట నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ బీజేపీ పార్టీ జనసేన పార్టీ ఉమ్మడి శాసనసభ అభ్యర్థి నెలవల విజయ్ శ్రీ వైసీపీ అభ్యర్థి మీద 29115 ఓట్లతో అధ్యధిక మెజారిటీ తో విజయ కేతనం ఎగరవేశారు. ఈ సందర్భంగా మండలంలోని రావులపాడు పంచాయతీ నందు స్థానిక టీడీపీ నాయకులు కె వి నాయుడు ఆధ్వర్యంలో విజయోస్తు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రవాస భారతీయులు పేరం వెంకట్ తేజ హాజరయ్యారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరి కొకరు పంచుకుంటూ అభినందనలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పేరం సందీప్ తేజ, మండల ఐటీడీపీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉదయ్ నాయుడు, నరేంద్ర యాదవ్, పెళ్లకూరు రవి, సుధీర్ నాయుడు, మోహన్ నాయుడు, పెంచల్ నాయుడు, చంద్రయ్య నాయుడు, మునికృష్ణ నాయుడు, బాలయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## పోలీసుల వద్ద నుండి సమాచారం సేకరించి రాయండి

**ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు ఎస్పీ హర్షవర్ధన్ రాజు సూచన**

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** పోలీసుల వద్ద నుండి సమాచారం సేకరించిన తర్వాతే ప్రింట్అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు ప్రచారం చేయాలని అలాగే రాసుకోవాలని తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలియజేశారు. ఈ మేరకు గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా ఏదైనా ఘటనలు జరిగినప్పుడు పోలీసు వారి వద్ద నుండి సమాచారాన్ని స్వీకరించి ప్రచారం చేయాలన్నారు. పోలీసుల నుండి సమాచారం స్వీకరించకుండా మీ పత్రికలలో, ఎలక్ట్రానిక్ మీడియా ప్రచురించడం వల్ల ప్రజలలో అనేక అపోహాలకు తావిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటన జరిగినప్పుడు వెంటనే స్థానిక పోలీసుల వద్ద నుండి సమాచారాన్ని స్వీకరించి



మీరు ప్రచురించ వలసిన దిగా కోరారు. అలా ప్రశ్నించడం ద్వారా శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కల్గించ కుండా మీరు కూడా భాగస్వామ్య లఅవుతారని ఆశిస్తున్నామ న్నారు. మీరు ఫోన్ చేసిన సమయంలో మీ ఫోనుకు స్పందించ కుండా మీకు సమాచారం ఇవ్వని అధికారుల పైన కూడా శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116